***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 12 జూలై, 2018.

## అక్రమ అరెస్టులకు ఖండన

పాత గుంటూరులో అక్రమ అరెస్టులకు గురైన బాధిత ముస్లిం కుటుంబాలను పరామర్శించడానికి వెళ్ళిన సిపిఐ – సిపిఐ(యం) రాష్ట్ర నాయకులను వారితోపాటు ఇతరులపైన పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి.

ముస్లిం బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని ఖఠినంగా శిక్షించాలని కోరుతూ ఇటీవల పాత గుంటూరులో పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించిన సందర్భంగా జరిగిన ఘటనను సాకుగా చేసుకొని రాజకీయ దురుద్దేశంతో అమాయకులైన వారిపై అధికార పార్టీ అండతో అక్రమంగా 94 మందిపై కేసులు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. ఇప్పటివరకు 16 మందిని అరెస్టు చేసి 54 రోజులు గడిచినా వారిని కోర్టుకు హాజరపర్చలేదు. ఇది రాజకీయ దురుద్దేశంతో జరుగుతున్నదిగానే ప్రజలు భావిస్తున్నారు.

ఇటీవల కాలంలో గుంటూరు జిల్లాలో మైనర్ బాలికలపై, మహిళలపై ఆత్యాచారాలు విపరీతంగా పెరిగాయి. వాటిని అరికట్టడంలో పోలీసు యంత్రాంగం విఫలమైంది. దోషులను అరెస్టుచేసి, శిక్షలు పడేలా చేయడంలోనూ రాజకీయ వత్తిడులకు లొంగుతున్నారు. దోషులను వదిలి అమాయకులపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు అక్రమ కేసులు ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాయి.

ఈ రోజు కార్యక్రమానికి అనుమతి లేదనే పేరుతో వామపక్ష కార్యకర్తలు, బాధిత కుటుంబాల ప్రజలు ప్రజాసంఘాల కార్యకర్తలపై లాఠీచార్జి చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. నిన్నటినుండి పోలీసులు వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులకు నోటీసులు జారీ చేశారు. అర్థరాత్రి రాష్ట్ర కార్యదర్శి, ఇతర నాయకుల ఇళ్ళకు వెళ్ళారు. అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా బాధితులకు సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, గుంటూరు (తూర్పు) జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్ సిపిఐ గుంటూరు నగర నాయకులు రావుల అంజిబాబు, అమీర్‌వలీ తదితరులతోపాటు సుమారు 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వెంటనే వీరిని విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పోలీసులు గత 54 రోజులుగా స్టేషన్‌లో నిర్బంధించిన అమాయకులను విడుదల చేయాలని, వారిపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ, పోలసుల నిర్బంధ చర్యలను ప్రజాతంత్రవాదులంతా ఖండించాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.వెంకటేశ్వరరావు)
సిపిఐ(యం)

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(గుర్రం విజయకుమార్)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(బి.బంగార్‌రావ్)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ